మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 28 ఫిబ్రవరి 2024 పేజీలు 8

- కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి
- ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం తథ్యం
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కుటుంబ పాలనలో అవినీతి అక్రమాలు
- సామాజిక న్యాయం మోడీ సారథ్యంలోని బిజెపితోనే సాధ్యం
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్
- లింగాలలో విజయ సంకల్ప యాత్ర రోడ్ షో ఘన స్వాగతం

# బీజేపీతోనే దేశానికి బంగారు భవిష్యత్




**లింగాల, మేజర్‌న్యూస్:** దేశ బంగారు భవిష్యత్తు బిజెపి ప్రభుత్వం తోనే ముడిపడి ఉందని, బీజేపీతోనే సుస్థిర పాలన, అభివృద్ధి సాధ్యమవుతుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర మంగళవారం అంబట్ పల్లి వెల్లి మీదుగా లింగాలకు చేరుకుంది .మండలంలోని వివిధ గ్రామాల నుండి బిజెపి శ్రేణులు అభిమానులు తరలివచ్చి ఈ యాత్రకు ఘన స్వాగతం పలికారు. రాత్రి జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు,కాంగ్రెస్ నేతలు ప్రకటించారని, ఎన్నికలు ముగిసి 75రోజులు దాటిపోయినా అవేమీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. మహిళలకు ఆర్టీసీ బస్సు మినహాయిస్తే గ్యారంటీల అమలు హామీలకే పరిమితమైందని, కొన్నింటిని ఎన్నో ఆంక్షలుతో అమలు చేయడానికి చూస్తున్నదని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక సర్వేలు, దరఖాస్తుల స్వీకరణ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ పథకాలతోనే జరుగుతున్నాయని, దేశ ప్రజలు ఆకాంక్షల మేరా ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం తధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడడంతో వారి కుటుంబ సభ్యులే అభివృద్ధి పడ్డారు తప్ప సామాన్యమైన ప్రజల బతుకులు మారలేదని అన్నారు. పదేళ్ల ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా కుటుంబానికి దూరంగా ఉంటూ దేశం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఖజానా ఖాళీ అయిందని చెబుతూ కాలయాపన చేస్తూ మరింత అప్పు పెంచే విధంగా పాలన సాగిస్తున్నదని అన్నారు. అవినీతి అక్రమాలతో తెలంగాణ సంపదను కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీల దోచుకుంటున్నాయని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే ప్రధాని మోడీ వల్లనే సామాజిక న్యాయం సాధ్యమని అన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి

మిగతా 2లో

## ఎమ్మెల్సీఅభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మార్చి 28న జరగనుంది. ఆ స్థానానికి ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇటీవల ఎమ్మెల్యేగా గెలవడంతో రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై ఫోకస్ పెట్టింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డికి హస్తం పార్టీ చాన్స్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు మార్చి 4న నోటిఫికేషన్ జారీ కానుంది. మార్చి 11 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మార్చి 14న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ.. మార్చి 28న పోలింగ్ జరగనుండగా ఏప్రిల్ 2న కౌంటింగ్ జరగనుంది.

## సైన్స్ ఫెర్‌తో సృజనాత్మకశక్తి మెరుగు పడుతుంది

### - ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సైన్స్ ఫెర్ కార్యక్రమంతో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి మెరుగు పడుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టులోని విశిష్ట నోబెల్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమంలో బండ్ల జ్యోతి పాల్గొన్నారు. చిన్నారుల ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, నాటికలు, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు రాధారెడ్డి, మధుమతి, నోబెల్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏఓ జయ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- సిసి కెమెరా నిఘాలో పరీక్షల నిర్వహణ
- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి, పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు మలుపు తిప్పే ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 12457 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, ఫ్యాన్లు, మూత్రశాలలు, బెంచిలు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

*- జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల ఏర్పాటు..!*

ప్రారంభం కానున్న ప్రథమ సంవత్సరం, జనరల్ విద్యార్థులు 5453, ఒకేషనల్ విద్యార్థులు 1123, మొత్తం - 6576, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 4882. ఒకేషనల్ విద్యార్థులు 999 మొత్తం 5881. ప్రథమ సంవత్సర, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు ౼12457, ఇందుకు గాను జిల్లా లో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో గవర్నమెంట్ సెంటర్లు 12, ప్రైవేట్ సెంటర్స్ 13

మిగతా 2లో

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని మంగళవారం నాడు దేవరకద్ర చిన్నచింతకుంట కౌకుంట్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో. చదువుకుంటున్నటువంటి పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు. దేవరకద్ర స్థానిక శ్రీనివాస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రేరణ తరగతులు నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జీఎం అర్ మధుసూదన్ రెడ్డి.హాజీరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తమ తల్లిదండ్రుల పేరు గర్వంగా నిలబెట్టాలని వారు అన్నారు చదువుల పట్ల శ్రద్ధ వహించి మంచి ఫలితాలను సాధించాలని మన ఊరు మండలానికి నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని వారు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు రాక రోడ్లపై తిరుగుతున్నారు మన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల కోసం ఉద్యోగుల నోటిఫికేషన్ వేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా టైం వృధా చేయకుండా కష్టపడి చదువుకోవాలని వారు అన్నారు. తమ అనుకున్న లక్ష్యాలను సాధించి నెరవేర్చుకోవాలని వారు ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు అది తొందరలోనే ఉండడంతో వాటి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని వారు తెలిపారు పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు, విద్యార్థులు పరీక్షల సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ఒత్తిడి గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు గోపీనాథ్ రెడ్డి అమర్ రెడ్డి మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మరియు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశానికి బంగారు భవిష్యత్

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలోకి రావడంతో పాటు నరేంద్ర మోడీ నే ప్రధానమంత్రి అవుతారని అన్నారు. దేశ సమగ్రత కాపాడడంలో మోడీ సర్కార్ విజయం సాధించిదన్నారు. 367 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్,అయోధ్య రామమందిరం నిర్మాణం వంటి అంశాలతోపాటు శత్రు దేశాల నుంచి భారత్‌నూ కాపాడడంలో మోదీ సర్కారు కృషి చారిత్రాత్మక మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకంలోనూ కేంద్రం వాటా ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే నల్లమల అటవీ ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లోరాష్ట్రంలోని అన్ని స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సుధాకర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, సంకల్ప యాత్ర ప్రముఖ శ్రీ వర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధులు సుధాకర్ రెడ్డి,సోలాంకి శ్రీనివాసులు, అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ రేనయ్య, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామోజీ, అచ్చంపేట ప్రబారి జగదీష్ రెడ్డి, లింగాల మండల శాఖ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం, బీజేవైఎం మండల అధ్యక్షులు కోలా శ్రీనివాసులు,గణేష్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. చీఫ్ సూపరింటెండెంట్లు -25, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 25, కస్టోడియన్స్ 5, అడిషనల్ సూపరింటెండెంట్లు 13, ఫ్లయింగ్ స్క్వాడ్ - 01, సిట్టింగ్ స్క్వాడ్స్ -02 ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి 8 గంటల లోపే చేరుకోవాలని 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని పేర్కొన్నారు. పరీక్షలు సజావుగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్స్‌గా ప్రకాశం శెట్టి, శ్రీనివాసులు పర్యవేక్షిస్తున్నారు.

***- ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు...!***

పరీక్ష రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్ నేరుగా పరీక్ష సెంటర్ కు తీసుకువెళ్లి పరీక్ష ఉదయం 9 నుంచి 12:00 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు పెన్ను, ప్యాడ్ మినహాయించి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు గాని, సెల్‌ఫోన్ వంటి పరికరాలను తీసుకురావద్దని అలాంటి వాటిని అనుమతి లేదు. పరీక్ష కేంద్రాల వద్దకు అరగంట ముందే పరీక్ష సెంటర్లకు హాజరుకావాలని, పరీక్ష ప్రశ్నా పత్రాన్ని సీసీ కెమెరా నిఘాలో ఓపెన్ చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ఎలాంటి మాస్ కాపింగ్‌కు పాల్పడకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, డిటి, ఏఎస్ఐలు, అధ్యాపకులు, సిట్టింగ్ స్క్వాడ్ బృందం, ఇన్విజిలేటర్ సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పర్యవేక్షించనున్నారు. గత ఏడాదిలో వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 23వ స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణత శాతం 61 శాతంలో వనపర్తి జిల్లా విద్యాపర్తిగా రాణిస్తున్న నేపథ్యంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సైతం పరీక్షలకు సైయ్యంటూ సిద్ధమయ్యారు. ఈ సంవత్సరంలోనైనా ఇంటర్మీడియట్ ఫలితాల్లో టాప్ 5వ స్థానంలోనైనా ఉంటుందా లేదా అన్నది వేచి చూడాలి.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

### - మరో రెండు గ్యారెంటీలు అమలు పట్ల హర్షం వ్యక్తం చేసిన శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్** : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం గ్యారంటీలను అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని ఇప్పటికే రెండు పథకాలు అమల్లోకి తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో రెండు గ్యారంటీలకు మంగళవారం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగారెడ్డి గూడ ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సచివాలయం వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి స్కీమ్‌లో భాగంగా రూ.500కు సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మరో రెండు గ్యారెంటీలు అమలు చేయడం పట్ల శ్రీనివాస్ నాయక్ ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ ప్రదానోపాధ్యాయుడు సస్పెండ్

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** పాఠశాల విధులపట్ల నిర్లక్ష్యం వహించినందుకు ప్రాథమిక విచారణ చేపట్టి దాని ప్రకారం మహబూబ్నగర్ రూరల్ మండలం నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంసుందర్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపినారు. పూర్తిస్థాయి విచారణ వెంటనే చేపడుతామని తెలియజేశారు.

## ప్రమాదవశాస్తూ అంటుకున్న గ్యాస్ సిలిండర్.. తప్పిన పెను ప్రమాదం

### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్ జిల్లా గట్టు మండల తప్పెట్లమోర్సు గ్రామంలో తలారి బజరన్న ఇంటిలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెల్లరేగాయి ఈ సంఘటనలో ఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలు, ఇంటిలోని నిత్యవసర సరుకులు చేనేత మగ్గం కాలి బూడిదఅయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరితమ్మ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును గ్రామ ప్రజలు వారికి వివరించారు చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తమై మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసారన్నారు అంతలోనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారనీ తెలియజేశారు. సరితమ్మ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనలో పెద్ద ప్రమాదమే తప్పిందని ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడం చాలా అదృష్టమని అన్నారు ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఆదుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. విరివెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి , మాల శ్రీనివాసులు, యూత్ లీడర్ కొండ పల్లి తిరుమల్, చేనుగొని పల్లి వేణు, వేణుగోపాల్, తప్పెట్ల మోరుసు మాజీ ఎంపీటీసీ ముక్కెరన్న, గద్వాల తిమ్మప్ప, మాజీ సర్పంచ్ నరసింహులు, అరగిద్ద మాజి ఎంపిటిసి, మహమ్మద్ అలీ, బాలకృష్ణ, మల్దకల్ మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, పుర నాగన్న, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన కార్యక్రమం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాల ల10వ తరగతి విద్యార్థులకు 2023 24 విద్యాసంవత్సరంలో పరీక్షలు రాయబోయే విద్యార్థులకు అవగాహన కల్పించునిమితము మండలంలోని ఆర్పీల ద్వారా అవగాహన సదస్సు కల్పించడం జరిగింది పరీక్షలు రాసే విధానము మార్కుల స్కోర్ చేసే విధానము ముఖ్యమైన ట్రిక్స్ సమస్యల సాధన చేసే విధానము తెలుగు హిందీ ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ సోషల్ సబ్జెక్టులలో ఉదయము 10 గంటల నుండి సాయంత్రం వరకు మండల కేంద్రంలో అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగింది మొత్తం విద్యార్థులు దాదాపుగా 520 మంది పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ గారు పాల్గొని తమ సందేశాన్ని ఇవ్వడం జరిగింది నోడల్ అధికారి నాగ్య నాయక్ కే దశరథ్ నాయక్ ప్రధానోపాధ్యాయులు జడ్పీహెచ్ఎస్ కారుకొండ రమాకాంత్ వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్ గా జయరాజ్ సత్యం శ్రీనివాసులు ఎంకే కవిత మంజులత రాఘవేందర్ మరియు సిద్ధాంతి సిఆర్పి జనార్ధన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆలయాలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రీతియాజ్



**గద్వాల (అల్లంపూర్) మేజర్‌న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతియాజ్ కుటుంబ సమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ చైర్మన్ చిన్నకృష్ణయ్య అర్చకులు సాగర స్వాగతం పలికారు. అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయాచకులు వీరికి వివరించారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రతియాజ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వాహనాలను ఒక క్రమ పద్ధతిలో పార్కింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలంపూర్ ఎస్సై ఏ నాగరాజుకు సూచించారు. గతంలో వాహనాల ద్వారా ఆలయాళంలో ఉన్న పార్కింగ్ లో నిలవడంతో అనేక ఇబ్బందులు తలెత్తాయని అలాంటి సంఘటన మరోసారి జరగకుండా ఊరు బయటనే ఉండా ఖాళీ స్థలంలో నిలిపే విధంగా గతంలో అలంపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్సై సూచనల మేరకు సలహాల మేరకు వాహనాలను పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలంపూర్ ఎస్సై కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకట నారాయణ రెడ్డి ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## పలు సమస్యలపై చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలంలోని గోపన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్ దేవరకద్ర ఎమ్మెల్యేతో పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మూత్రశాలలు ,స్కూల్ ప్రహరీ గోడ, స్కూల్ ఆవరణలో విద్యుత్ స్తంభం, మరియు పాఠశాలలో సైన్స్ టీచర్లు లేని పలు సమస్యలపై దేవరకద్ర ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించి తొందర్ లోనే మీ సమస్యకు పరిష్కారం చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాంబాబు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో విద్యుత్ వినియోగదారులు నేడు లింగంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు, సోమేశ్వర బండ, మాద్వార్, లింగంపల్లీ, ఉప్పర్ పల్లి, గర్లపల్లి, మల్లేపల్లి, చిన్నపోర్ల, పెద్దపోర్ల, ఏడివెల్లి, గ్రామాలకు సాయంత్రం 2:00 %ూవీ% గంటల నుండి 4:00 %ూవీ% వరకు సబ్ స్టేషన్ మరియు లైన్ పని మరమ్మత్తుల కొరకు కరెంట్ అంతరాయం కలుగుతుంది కావున వినియోగదారులందరూ సహకరించాలని ఏఈ రామకృష్ణ కోరారు.

## ఘనంగా ఇరవై నాల్గవ మహాశివ పూజ
### - స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**మక్తల్, మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ఇరవై నాల్గవ మహాశివపూజ ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మంగళవారం ఉదయం స్వామివారిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వాకిటి లలిత దంపతులు, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక మహాశివపూజలో భాగంగా కలశపూజ, స్వామివారి విగ్రహ ఊరేగింపు, ఆ తర్వాత లక్షపుష్పార్చన, అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు చేపట్టారు. ఆ తర్వాత దామోదర జువెలర్స్ తాళంపల్లి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్ దంపతులు, నేరడగం మఠాధిపతి పంచమ సిద్దలింగ స్వామి, గురుస్వాములు వెంకట్ రెడ్డి, ఇతర స్వాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదరంగ పోటీలు



**మహబూబ్‌నగర్ విద్యా విభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పిజి ఉమెన్ కప్ 2023–24 పేరుతో గల క్రీడల్లో భాగమై నటువంటి మొదటగా చదరంగం పోటీలను కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ చదరంగం ప్రపంచ ఆటలలో ప్రఖ్యాతి వహించింది ఈ ఆటను ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 61 కోట్ల మంది చదరంగం క్లబ్బులలోనూ, ఇంట ర్నెట్లలోను, ఈమెయిల్ ద్వారానో ప్రపంచ వ్యాప్తంగా జరిగే పోటీలలో ఆడతారన్నారు. చదరంగం ఆడటం బుద్ధికి కసరత్తుగా కొంతమంది గుర్తిస్తారు. చదరంగం ఆటలో మేధాశక్తి విజ్ఞాన పరిజ్ఞానం వ్యూహాత్మకత కళా నైపుణ్యం కలిసి ఉంటాయని స్నేహ భావం పెంపొందుతుందని ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పిజి ఉమెన్ కప్పు పేరుతో ప్రారంభిస్తున్న ఈ క్రీడలను ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగిస్తూ విద్యార్థుల్లో తమను తాము పోర్తుగా తీసుకుంటూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రావాలనే ఉద్దేశంతో ప్రారంభిస్తూ ఉన్నట్లు ఇలాంటి క్రీడలను ప్రోత్సహించడం అత్యుత్తమ క్రీడాకారులకు బహుమతులు ఇవ్వడం వలన క్రైమ్ గ్రాఫ్ తగ్గి సాధారణ నేరాల సంభవం తగ్గుతుందన్నారు. ఆట స్థలంలో సరైన స్ఫూర్తి మరియు విషయాల పట్ల సరైన విధానం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపల్ మాట్లాడారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఉజ్జెల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు మంగళవారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కలెక్టర్‌గా ప్రసాద్, డిఇఒగా కార్తీక్, ఎంఈఓగా తరుణ్, హెచ్ఎంగా భవాని, ముగ్గురు పిఈటీలు 25 మంది టీచర్లు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు చాలా చక్కగా నిర్వర్తించారని అలాగే క్రమశిక్షణతో పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు చిన్నప్పటినుండే ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పదవులు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ,కృష్ణవేణి, మహేష్ కుమార్, భవ్య శ్రీ,రామకృష్ణ విద్యా వాలంటీర్లు సంధ్య,మంజుల పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ మేకల నర్సింగప్ప, మాజీ సర్పంచ్ వాకిటి రాజు మాజీ ఉపసర్పంచ్ స్వప్న, కలబంద బసవరాజు, రవి,సురేష్ యువజన సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలి

### - బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో జిల్లా బాలల సంరక్షణ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి , 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అబ్బాయికి బాల్య వివాహం జరిపిస్తే, బాల్య వివాహం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్నతనంలో వివాహం అయిన ఆడపిల్ల చదువు మానేసి ఎలాంటి సంపదన లేకుండా అత్తవారింట్లో నడుచుకునే విధానం తెలియక బాల్య వివాహం కారణం చేత చిన్న వయసులో గర్భం దాల్చి తల్లి కావడం, అనంతరం ఎదురయ్యే అనేక సమస్యలకు చిన్నతనంలో వివాహం చేయడం కారణం అవుతుందని అన్నారు. అదేవిధంగా బాల్యంలో ఎదురయ్యే సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్ మీకు సహాయం చేస్తుందని అవసరమైన ప్రతి ఒక్కరు 1098 ఉచిత ఫోన్ నెంబర్ కు సమాచారం తెలిపి సహాయం పొందాలని తెలిపారు. కిషోర బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అందుకు అంగన్వాడి సెంటర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆడపిల్లల అక్రమ రవాణ పట్ల జాగ్రత్తలు అవసరమని, తెలియని వారితో సన్నిహితం మంచిది కాదని అన్నారు. తల్లిదండ్రులకు చదువుకునే పాఠశాలకు ఇబ్బంది కలిగించే పనులు చేయకుండా ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని ఆమె సూచించారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు : ఏ.యస్.ఐ, శ్రీదేవి



**మక్తల్, మేజర్‌న్యూస్:** యస్.పియోగేష్ గౌతమ్ ఐపీయస్ ఆదేశాల మేరకు మక్తల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.యస్.ఐ శ్రీదేవి మాట్లాడుతూ స్కూల్లో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షి టీం పోలీసులు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి సుస్థిర అభివృద్ధిలో కెమిస్ట్రీ పాత్ర అమోఘం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ ఆడిటోరియంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు కెమిస్ట్రీ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశం పై కార్యక్రమం నిర్వహించారు. సదస్సు కు ముఖ్య అతిధిగా పీ యూ వీసీ హాజరై మానవ సుస్థిర అభివృద్ధి లో కెమిస్ట్రీ పాత్ర ముఖ్యమైనదని, యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ నెలకొలపుతున్నామని, విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకుంటే సబ్జెక్టు నేర్చుకుంటారని, అప్పుడే కొత్త ఆవిష్కరణ లు చెయ్యడానికి అవకాశం ఉంటుందని, ఫలితంగా మానవాళి జీవితం సంతోషంగా ఉంటుందని, అధ్యాపకులకు సీడ్ ఇస్తున్నామని, దాంతో యూనివర్సిటీలో రీసెర్చ్ ప్రతి ఒక్కరూ చేస్తున్నారని అన్నారు. కీనోట్ స్పీకర్ ఐఐ సిటీ డైరెక్టర్ డా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఫెలోషిప్‌లు ఇస్తున్నాయని, వాటిని అందిపుచుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని, దేశంలో 37 రీసెర్చ్ సెంటర్స్ ఉన్నాయని, ముఖ్యంగా స్త్రీలు పరిశోధనల పై మక్కువ చూపడం లేదని, ఆ దిశగా అందరూ ఆలోచించాలని, నేచర్ గొప్ప శాస్త్రవేత అని, మందులు 80% నుంచి ప్రకృతి నుంచి పొందుతున్నామని, వెహికల్స్, ఎలక్ట్రానిక్స్, గృహ నిర్మాణ రంగం లో కెమిస్ట్రీ ముఖ్య పాత్ర పోషిస్తుందని, కెమిస్ట్రీ అన్ని సబ్జెక్ట లకు అనుసంధానం గా ఉంటుందని,మానవాళి కీ తీవ్ర ముప్పు దోమల వల్ల ఉంటుందని, వాటి నివారణ కోసం పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఐఐసిటీలో పీహెచ్డీ చెయ్యడానికి సెట్,నెట్, జెఆర్ఎఫ్‌లో అర్హతలతో పాటు ఆసక్తి ఉండాలని అప్పుడు మాత్రమే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. కన్వీనర్ డా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 100 పైగా అబ్స్ట్రాక్ట్స్ వచ్చాయని, 200 మెంబెర్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధు సూదన్ రెడ్డి, చైర్మన్ డా చంద్ర కిరణ్, ఈసీ మెంబెర్ డా నూర్ జహాన్, కన్వీనర్ డా. శ్రీధర్ రెడ్డి, ప్రొ మనోహర్, డా నాగయ్య, రాజేందర్ రెడ్డి, కో కన్వీనర్స్ కె. రామ్మోహన్, ఎస్.అయేషా హాష్మీ,డా ఎస్.రవి కుమార్, బి.సిద్ధ రామ గౌడ్, డా రూపావాణి, డా. పి.రామరాజు, బేబీ లత, దాదీప్తి రెడ్డి, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడాన్ని ఒక్కరూ అలవాటు చేసుకోవాలి

### - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పి.డీ నర్సింగ రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పొదుపు చేయడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పీ.డీ నర్సింగ రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన 2కె రన్ కార్యక్రమాన్ని కృష్ణవేణి చౌక్ వద్ద జెండా ఊపి అయన ప్రారంభించారు. కృష్ణవేణి చౌక్ నుంచి రాజీవ్ మార్గ్ వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 2 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం అయ్యపు రెడ్డి, ఈ.డి ఎస్.ఈ కార్పోరేషన్ రమేష్ బాబు, పశుసంవర్ధకశాఖ వెంకటేశ్వర్లు , డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, వివిధ శాఖల అధికారులు,బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
28 ఫిబ్రవరి 2024

## కిటకిటలాడిన జమ్ములమ్మ జాతర



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో శ్రీశ్రీశ్రీ స్వయంభుగా వెలసిన జములమ్మ దేవతకు లక్షలాది మంది వచ్చి అమ్మవారి మొక్కులు తీర్చుకుంటారు. తెలంగాణలో సమ్మక్క సారక్క జాతరలాగే జోగు లాంబ గద్వాల జిల్లాలో గద్వాల పట్టణంలో జములమ్మ జాతర బ్రహ్మాండంగా జరుగుతుంది. ఈ దేవతకు కర్ణాటక ,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దేవతకు పూజలు నిర్వహిస్తారు, కోరిన కోరికలు తీర్చే మా అమ్మ జమ్మలమ్మ తల్లి అని మొక్కుబడులు చెల్లించుకొని నైవేద్యం పెట్టి పూజలు చేస్తారు ఈ కార్యక్రమానికి గద్వాల జమ్ములమ్మ దేవత ఎండోమెంట్ అధికారులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి తాగునీరు, వైద్య వ్యవసతి, భక్తులు ఉండడానికి చలవ పందిళ్లు వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, దేవాదాయ శాఖ అధికారి పురేందర్ కుమార్ తెలియజేశారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీఆర్బీ డిఎస్పీ కృష్ణ కిషోర్



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగా అచ్చంపేట డీఎస్పీగా పనిచేస్తూ బదిలీ పై వనపర్తి జిల్లా డీసీఆర్బీ డిఎస్పీగా కృష్ణకిషోర్ బాధ్యతలు చేపట్టారు. మంగళవారం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. వనపర్తి డీసీఆర్బీ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, త్వరితగతిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొంకల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారము స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఒకరోజంతా ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించి పాఠాలను బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా విద్యార్థి విద్యా రాణి, పిఈటిగా విద్యార్థి రేవంత్ గౌడ్, అటెండర్గా మధుకృష్ణ, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను పోషించారు. అనంతరము ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు పాటు ఉపాధ్యాయులుగా విధుల నిర్వహణలో ఉన్న కష్టాలను, విద్యార్థుల అల్లర్లను, అనుభవ పూర్వకంగా తెలిసిందని అన్నారు. దీనివలన విద్యార్థులలో ఇప్పటి నుంచే ఉపాధ్యాయులు కావాలనే కాంక్ష పెరుగుతుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులను ప్రధానం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కని వేషధారణలో తయారుచేసి, వారి పిల్లలు ఉపాధ్యాయులుగా నటించడం చూసి ఆనందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, ఆర్.రవికుమార్, తిరుమలమ్మ, శ్రీజ పాల్గొన్నారు.

## సబ్ డివిజన్‌లో విద్యుత్ కోతలు లేవు : ఏడీఈ చంద్రశేఖర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలో అధికారికంగా ఎలాంటి విద్యుత్ కోతలు లేవని కల్వకుర్తి ఏడిఈ చంద్రశేఖర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొంతమంది విద్యుత్ సరఫరా విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దన్నారు, ఎక్కడైనా ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తే సంబంధిత శాఖ అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి గాని, విద్యుత్తు సంస్థల నుంచి కానీ ఎలాంటి అధికారిక విద్యుత్ కోతలు లేవని ఆయన స్పష్టం చేశారు. గృహ అవసరాలతో పాటు, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు, ఎక్కడ విద్యుత్తు సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు





**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని అక్షయ గ్రాండ్ హోటల్ నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కుల వృత్తులను లాభదాయకంగా మార్చడం, కులవృత్తి, చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 18 కేటగిరీలలో పని చేస్తున్న చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థిక సాయం అందిస్తారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల పాటు నైపుణ్యంలో అడ్వాన్సు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు రూ.500 చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. లబ్ధిదారులకు 5 శాతం వడ్డీతో రూ.3 లక్షల వరకు రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు తమ వివరాలను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జత చేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి , ఎం.ఎస్.ఎం.ఈ సహాయ సంచాలకులు బి. శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, డి.ఆర్.డి.ఓ. పి.డి నరసింగ రావు, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎల్డీఎం అయ్యపు రెడ్డి, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కో–ఒర్డినటర్ శేఖర్, సంబంధిత 18 రకాల చేతి వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పథకాలు అందించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రాయితీతో 500 రూపాయలకు ఇచ్చే సిలిండర్, ఉచితంగా ఇచ్చే 200 యూనిట్ల విద్యుత్తును ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మార్వో చంద్రశేఖర్ గారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం అందించలేదని ఈ 10 సంవత్సరాల కాలంలో అనేకమంది వివాహాలు చేసుకున్నారని వేరువేరుగా కుటుంబాలు విడిపోయాయని దీంతో రేషన్ కార్డు ప్రాతిపాదికనే పథకాలు అందిస్తామంటే చాలామంది నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రేషన్ కార్డును పరిధిలోకి తీసుకోకుండా ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆధారంగా తీసుకొని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలను అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నూతన రేషన్ కార్డులను కూడా దశలవారీగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం రేషన్ కార్డుకు సాకు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయకూడదని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సుభాష్ వెంకటేష్ నాయకులు సురేష్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా చూస్తాం : ఎంపీడీవో కోటేశ్వర్



**పానగల్ (మేజర్‌న్యూస్):** మండలంలోని గ్రామాలలో రానున్న వేసవికాలంలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపడతామని పానగల్ ఎంపీడీవో కోటేశ్వర అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని అన్నారం తండా వెంగళాయిపల్లి గ్రామాలలో పర్యటించారు, ఈ సందర్భంగా గ్రామాలలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేపడుతున్న పనులను పరిశీలించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పని కల్పించడం జరుగుతుందని కూలీలకు అవగాహన కల్పించారు, కూలి పనికి హాజరైన వారికి మాత్రమే మస్టర్లలో హాజరు వేయాలని పనికిరాని కూలీలకు హాజరు వేస్తే చర్యలు తప్పవని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లను హెచ్చరించారు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను ఆయన పరిశీలించారు, నర్సరీలో పెంచుతున్న మొక్కలకు చలువ సమయంలో నీటిని పెట్టాలని తెలిపారు, అనంతరం గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యపై ప్రజలతో మాట్లాడారు, ప్రజలు నీటిని వృధా చేయకుండా అక్రమంగా వాడుకోవాలని సూచించారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ ప్రజలకు వివరించారు, కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రఘురాం తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేటమండలం ఏదుట్ల జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠాలు బోధించారు హెచ్ఎంలో సంధ్య డిఈఓగా రాఘవేంద్ర రాజు ఎంఈఓగా వివేక్ కలెక్టర్ గా సిద్ధార్థ మరో 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు మంచిగా బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మధుసూదన్ రావు నరేంద్ర చారి కురుమన్న శ్రీనివాసులు గగనం శీనయ్య మురళి దామోదర్ రెడ్డి సాయిబాబా గోపాల్ శ్రీదేవి రాధ రవి తదితరులున్నారు.

## మల్లయ్య జాతర రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లు తొలగింపు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రతి యేట శివరాత్రికి జరిగే గట్టు మల్లయ్య జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రోడ్డుకు ఇర వైపుల అడ్డంగా ఉన్న కంపచెట్లను మంగళవారం తొలగిం చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్లు తెలిపారు. నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సావేటర్ సాయంతో కుమ్మెర గట్టు మల్లయ్య జాతరకు ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా మల్లయ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధాన రోడ్డు మార్గాలైన కారుకొండ, గుడ్లనర్వ, కుమ్మెర గ్రామాల మధ్య ఉన్న రోడ్లకు, మల్లయ్య గట్టుకు వెళ్ళే దారిలో ఉన్న కంపచెట్లను, రాళ్ళను తొలిగించినట్లు తెలిపారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు తాగునీరు. నీడ వసతి, ఇతరతర అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మిద్దె మల్లేష్, మాజీ సర్పంచ్ మిద్దె బాల్ రాజు తదితరులు ఉన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి

### - ఎగ్జామ్స్ చీఫ్ సూపరిండెంట్ ఏ. సురేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని, పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ ఏ, సురేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తిలోని 7 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు, ఎలాంటి ఒత్తిడి ,ఆందోళన లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు, ఇంటర్ ప్రథమ సంవత్సరం 1568 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 1258 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. క్వశ్చన్ పేపర్స్ పోలీస్ స్టేషన్లో భద్రపరచడం, 7 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రిన్సిపాల్స్,కస్టోడియన్, రూట్ ఆఫీసర్, సియస్, డివో ఏర్పాట్లను పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఒక నిమిషం ఆలస్యం అయినా అనుమతించమన్నారు, ఆయన వెంట ఎగ్జామ్స్ కస్టోడియన్ వేణు, సదానందం గౌడు, మల్లేష్ రమాకాంత్, రాజేష్, భీమేశ్వర్, బాల్ రాజ్ , శ్రీనివాస్,మహబూబ్ అలి, నయీమ్, జుబేర్ ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**బిజినేపల్లి మేజర్న్యూస్:** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినొత్సవం జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ బోధనతో విద్యార్థులను ఆకట్టుకున్నారు .డీఈవోగా కే.సౌమ్య మండల విద్యాధికారిగా డి.సునీత, ప్రధానోపాధ్యాయులుగా ఎండీ.ముస్కాన్ బేగంభాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డిసార్, పాలెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరులు సార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసురెడ్డి సార్ ఉపాధ్యాయులు కృష్ణ సార్ ,వెంకటనరసమ్మ ,సుగుణకుమారి ,సమతి భాగ్యలక్ష్మి ,అరుణకుమారి ,శాంత టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### :ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు





**అయిజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మీరెడ్డి నుండి స్వామివారి విగ్రహం ఊరేగింపు మొదలుపెట్టారు. ఈ ఊరేగింపులో భాగంగా ఆదివాసి ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి.ఈ ఊరేగింపులో ప్రజాప్రతినిధులు అయిన టిఆర్ఎస్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి , అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అలంపూర్ యువజన నాయకుడు ఆర్ కిషోర్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా దైవ దర్శనం చేసుకుని దైవ ఆశీర్వాదం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, ఆనంద్, దగ్గుబాటి తిరుమల, ఆరేపల్లి రాము, సురేష్, జానీ, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతి లేదు

### - స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలి - డీఐఈఓ




**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్న్యూస్ :** 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షల్లో స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ ఆదేశించారు. మంగళవారం మాధ్యమిక విద్య కార్యాలయంలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలకు తగు ప్రొఫార్మాలు, ఆదేశాలు జారీ చేసారు. డీఐఈఓ మాట్లాడుతూ, జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం10,976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నారని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 9 గం. తర్వాత ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నడుమ ప్రశ్నాపత్రాల పంపిణీ జరుగాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడే విద్యార్థుల పట్ల బోర్డు ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థకు స్ఫూర్తిదాయకం అయిజ సింగల్ విండో కార్యాచరణ



**అయిజ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే పిఎసియస్ ద్వారా రైతులకు రుణాలు, వారికి అవసరమయ్యే క్రిమిసంహారక, ఫర్టిలైజర్లు అందించడమే కాక సామాన్య జనానికి చేరువయ్యే విధంగా నాన్న మీద సరుకులను తక్కువధరతో అందించేందుకు, సూపర్మార్కెట్ ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమని జోగులాంబ గద్వాల జిల్లా సాహకార శాఖ అధికారి(డిఎస్ఓ) ప్రసాద్ రావు అన్నారు. మంగళవారం నాడు జిల్లా అదనపు రిజిస్ట్రార్లు మహేష్, విజయభాస్కర్ రెడ్డి, ఎఓ నారాయణతో కలిసి అయిజ సింగిల్ విండో సూపర్ మార్కెట్ ను సందర్శించారు. గతంలో తాను ఉమ్మడి పాలమూరు జిల్లా డిసిఓగా పని చేశానని, ఇలా వినూత్నంగా రైతులకు మరియు సామాన్య ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయడంలో అయిజ పిఎసియస్ ముందుందన్నారు. గత 4 సంవత్సరాలుగా రకరకాల వ్యాపార మరియు సేవా భావంతో సొసైటీ పాలకవర్గం చేస్తున్న కృషి వల్లే ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. ఇది తమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ఆడిట్ లో స్పష్టమైందని, గతంలో సి గ్రేడ్ ఉన్న ఈ సొసైటీ ప్రస్తుతం ఎ గ్రేడ్ తెచ్చుకోవడమే దీని అభివృద్ధి గ్రాఫ్ పెరుగుతుందని అనడానికి చక్కని నిదర్శనం అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గోదాములు నిర్మించి, రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని, దీనికై 1.25 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రకటించారని, ఇప్పటికే అయిజ సొసైటీకి ప్రభుత్వం 2 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించిందని, అందులో గోదాములు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సొసైటీ ఇంకా పులికల్ గ్రామంలో ఒక పెట్రోల్ బంకు ఏర్పాటు, మండల కేంద్రంలో గోదాముల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, సామాన్య ప్రజలకు ఉపయోగించే విధంగా 300 రకాల సేవలు అంటే సర్టిఫికెట్లు జారీ, వృద్ధులకు నేరుగా పెన్షన్ డబ్బులు చెల్లించేందుకు, ఫ్లైటు, రైలు టికెట్లు బుక్ చేయడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడానికి కమ్యూనిటీ సర్వీస్ సెంటర్(సిఎస్) కూడా అయిజ సొసైటీకి మంజూరు అయిందని ఆయన అన్నారు. త్వరలో దాన్ని ప్రారంభించి ప్రజలకు మేలు చేసే విధంగా చూడగానే ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, సూపర్ మార్కెట్ ఇంచార్జ్ భీమార్జున్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది జీవన్, శ్రీనివాస్, భక్త ప్రహ్లాద, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు పార్లమెంట్ స్థానం బిసి అభ్యర్థికి కేటాయించాలి



**మక్తల్, మేజర్ న్యూస్:** పాలమూరు పార్లమెంట్ స్థానం బీజేపీ పార్టీ ఎంపీ టికెట్ బిసిలకు కేటాయించాలని పలు బిసి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో బిసి సంక్షేమ సంఘం, బిసి సేన ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు యాదవ్ మాట్లాడుతూ పాలమూరు పార్లమెంట్ నుండి బీజేపీ ఎంపీ టికెట్ బిసిలకు కేటాయించాలని పాలమూరు పార్లమెంట్ పరిధిలో 60శాతం బిసి ఓటర్లు ఉన్నారని బిసి అభ్యర్టికి ఎంపీ టికెట్ ఇస్తే కచ్చితంగా గెలిప్పించుకుంటామని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణ నాయకులకు ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశలు ఉండడంతో బీజేపీ అధిష్టానం సామజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని బిసి అభ్యర్థికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సేన జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ నర్సిములు, గోపి, రాజు, వెంకటేష్ పలు బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదో బెటాలియన్ లోని సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు జరుపుకున్నారు విద్యార్థులే ఆయా తరగతి లో వెళ్లి సబ్జెక్టులను బోధించడం జరిగింది. విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల తమలోని విలువలను నైపుణ్యాన్ని జీవిత లక్ష్యాలని విద్యార్థి దశనుంటే తెలుసుకుంటారని అన్నారు వ్యాయామ ఉపాధ్యాయులుగా అనిల్. యు శంకర్ ఉన్నారు. పాఠశాల హెచ్ఎం షేక్షావలి స్కూల్ ఇన్చార్జ్ ఆంజనేయులు ఉపాధ్యాయులు తిమ్మప్ప, బషీర్, వెంకటేశ్వర్లు, అరుణ కుమారి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని అడవి జంతువు దాడిలో ఆవు దూడ మృతి



**వెల్దండ :** గుర్తుతెలియని అడవి జంతువు దాడిలో ఆవు దూడ మృతిచెందింది. మండల కేంద్రానికి చెందిన గంటల లక్ష్మయ్య. అనే రైతు సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. తిరిగి మంగళ వారం ఉదయం వెళ్లి చూడగా మృత్యువాత పడి ఉంది. దూడ పై గుర్తు తెలియని అడవి జంతువు దాడి చేసి చంపినట్లు గుర్తిం చి అటవీశాఖ అధికారు లకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన దూడను, పాద ముద్రలను పరిశీలించారు. విలువ సుమారుగా దూడ 18 వేల వరకు ఉంటుందనీ రైతు లక్ష్మయ్య బోరున విలపించారు. మండలంలోని గ్రామాల రైతులు తమ పొలాల వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకుని అందులో పశు వులను, లేగ దూడలను కట్టేసుకోని రక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్ ప్రజలకు సూచించారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సూర్యచంద్ర



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో మంగళవారం రోజు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్‌ను అయిజ మండల కాంగ్రెస్‌పార్టీ టౌన్ అధ్యక్షుడు సూర్యచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు మారడం అనేది కాంగ్రెస్ తీసుకున్న ఒక గొప్ప నిర్ణయం అని ప్రజలు నూతన అధికారులను గౌరవస్తూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అప్పుడే మండలం పట్టణ అభివృద్ధి చేసిగా వెళ్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేష్, నగేష్ అయిజ టౌన్ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జి సుమన్ ఇమ్ము ఇమ్మానియేలు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**- ఇంటర్మీయట్, ఎస్ఎస్‌సి పరీక్షలకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు - జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్**





**గద్వాల మేజర్ న్యూస్:** ప్రాపర్టీ నేరాలు జరుగకుండా వాటి నియంత్రణకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి గద్వాల్ సర్కిల్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం అయి ఎన్ బి డబ్ల్యు ఎస్ ఎక్జిక్యూట్, ఎక్సైజ్, ఎలక్షన్స్ కేసులు, ప్రాపర్టీ కేసుల పై రివ్యూ నిర్వహించి ప్రాపర్టీ నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యల పై పోలీస్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రాపర్టీ నేరాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అందులో బాగంగా ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సీసీ కెమెరాలు లేని చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో పెట్రో కార్స్ మరియు ఫుట్ పెట్రోలింగ్ పెంచాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచి నిత్యం పాయింట్ బుక్స్ ను చెక్ చేయలని సూచించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జి లు ,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు.నేను సైతం కార్యక్రమం లో బాగంగా ఆయా షాప్స్ లలో, వ్యాపార సముదాయాలలో సీసీ కెమేరాలు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గద్వాల్ సర్కిల్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసులలో ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ప్రదర్శించకుండా పారదర్శకంగా విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయలని, ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సమయంలో నమోదైన కేసులను విచారణ పూర్తి చేసి చార్జిషీట్ వేసి సీసీ నెంబర్ల పొందాలని అలాగే ఎక్సైజ్ కేసులలో ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ తేపించుకొని కేసులను పూర్తి చేయాలన్నారు. ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబందించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని ఎన్ బి డబ్ల్యూ ఎస్ లను ఎగ్జిక్యూట్ చేయాలనీ ఆదేశించారు. రేపటి నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు, తరువాత జరగబోయే ఎస్ ఎస్ సి బోర్డ్ పరీక్ష లకు పకడ్బందీ గా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, పేపర్స్ ను పరీక్ష కేంద్రాలకు, తరువాత పోస్టు ఆఫీస్ కు తరలించే సమయంలో ఎస్కార్ట్, పరీక్ష కేంద్రాల దగ్గర సంబంధిత అధికారులు తనిఖీలు చేసే క్రమం లో పోలీస్ సిబ్బంది ప్రజెంట్ ఉండాలని, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రాపర్ గా బందోబస్తు నిర్వహించాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విసిటింగ్ లో బాగంగా స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్పీ తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. ఆయా కేసులలో పట్టుబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీ ని పరిశీలించారు. ఆయా వాహనాలు యొక్క వివరాలను, కేసులా స్థితిగతులను ఎస్సై పర్వతాలు ఎస్పీ కీ వివరించారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలలో 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, అయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీ ను కోర్టు అనుమతితో డిస్పోసల్ చేయాలని, ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలను కోర్టు ద్వారా రిలీజ్ ఆర్డర్ తెచ్చుకొని వాహనాలను సంబంధీకులు తీసుకెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఎస్సై కు సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ కె.సత్యనారాయణ, గద్వాల్ సి. ఐ టాటా బాబు, ఎస్పీ సీసీ లోహిత్ కుమార్, గద్వాల్ రూరల్, గద్వాల్ టౌన్, గట్టు,ధరూర్,కేటీ దొడ్డి, మరియు మల్దకల్ ఎస్సై లు పర్వతాలు, శ్రీనివాస్, రామ కృష్ణ , విజయ్ కుమార్,శ్రీనివాస రావు , సురేష్ లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: సిఐ చంద్రశేఖర్



**మక్తల్, మేజర్ న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ మార్చి తొమ్మిదవ తేదీ వరకు ఉన్నందున మక్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, మరియు వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజమార్గమని సిఐ పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సిఐ సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ కోరారు.

# గుమ్మడంలో ఉచిత మానవతా ఆరోగ్య వైద్య శిబిరం



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుమ్మడం గ్రామం లో మానవతా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని అల్లూరి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అన్ని గ్రామాలకు సరైన వైద్యాన్ని, ఆరోగ్య జీవన విధానాన్ని అందించి, హెూమియోపతి మరియు యోగాలను అందుబాటులోనికి తీసుకోని వచ్చి, వైద్యంతో పాటు ప్రజలలో ఆరోగ్య చైతన్యం, అవగాహన కల్పించి అందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిచడమే లక్ష్యంగా గత 32 ఏళ్ళుగా విశ్వ మానవతా సంస్థకృషి చేస్తూ ఉంది. అన్నిరకాల వ్యాధులకు నిపుణులైనటువంటి హెూమియోపతి వైద్యులచే చికిత్స చేసి, నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం అందించి ఉచితముగా హెూమియోపతి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయ మోహన్ మాట్లాడుతూ ప్రజలు యోగా ,ధ్యానం, ఆరోగ్యం పై శ్రద్ధ వహించి తమ జీవన విధానాన్ని ఆరోగ్యవంతంగా మార్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఫౌండర్ మరియు అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్ చౌదరి వనపర్తి జిల్లా డిఎంహెచ్ఓ జయమోహన్, హెూమియోపతి వైద్యులు జ్యోత్స్న, సహదేవ్, ఏఎన్ఎంలు ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్‌వోసీ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి నియోజకవర్గం వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు మంగళ వారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎల్‌వోసీ లను అందజేశారు. పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన అనంతమ్మకు రూ.2లక్షల 50 వేలు, గోపాల్పేట మండలం ఏదుల గ్రామానికి చెందిన నరేందర్ కు రూ. లక్ష, ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన నాగరాజుకు రూ. 1లక్ష 80వేల విలువ గల ఎల్‌వోసీ లను ఎమ్మెల్యే హైదరాబాదులోని తన కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ కుటుంబాలకు ఎల్‌వోసీలు అందజేసి తమను ఆదుకున్న ఎమ్మెల్యే కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం : ఎస్సై ఎస్ఎం నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజమర్గమని ఎస్సై ఎస్ఎం నవీద్ అన్నారు. మండలంలోని రాజీపడదగిన కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలన్ని మంగళవారం ఓ ప్రకటనలో ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వివాదాలు అనేవి పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని కక్షలతో సాధించలేనిది ఏమి లేదన్ని రాజీమార్గంతో రాజీపడి కేసులు లేకుండా చేసుకోవాలన్నారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలు, డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, మరియు వివిధ కేసులను న్యాయ స్థానాల చూటూ తిరగకుండా రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కావున మార్చి నెల 9 వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

## బ్రైట్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు



**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని బ్రైట్ గ్రామర్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు మై ఈడెన్ ప్లాజా గార్డెన్‌లో వీడ్కోలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి పదవ తరగతితో సత్ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పదవ తరగతిలో పరీక్షలు రాయడానికి కావలసిన ప్రణాళికను చేయవలసిన కృషిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిఎస్‌పికి అభినందనలు తెలిపిన రెడ్ క్రాస్ చైర్మన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ డిఎన్‌పి గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును రెడ్‌క్రాస్ ప్రతినిధులు మంగళ వారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్,వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్యలు డిఎస్‌పిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛ అందజేసి అభినందనలు తెలిపారు.

## లక్ష్మీపల్లిలో వైభవంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

### - ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు - అట్టహాసంగా బహుమతుల ప్రదానోత్సవం




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో మంగళ వారం నాడు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు చక్కగా విద్యా బోధన చేశారు. జిల్లా కలెక్టర్ గా అభిషేక్,డి ఇ ఓ గా సహస్ర, ఎ యం ఓగా అశ్విని కుమారి, సి యం ఓ గా రోహిత్, యంఇఓ గా అవంతిక, కాంప్లెక్స్ హెచ్ యం గా బాలకృష్ణ చారి, ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి గా ప్రశాంతి, పాఠశాల హెచ్ యంగా డి.చిన్నారి లతో పాటు మొత్తం 22 మంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఆయా తరగతుల పాఠ్యాంశాల కు సంబంధించి ఆకర్షణీయమైన బోధనోప కరణాలు, చార్టులను ఉపయోగిస్తూ చక్కగా బోధన చేస్తూ అందరిచే శభాష్ అనిపించారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కారు లో వచ్చిన కలెక్టర్, డి ఇ ఓ లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, డి ఇ ఓ లు ప్రతి తరగతి గదులను , ఉపాధ్యాయుల బోధన పనితీరును, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పర్యవేక్షించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ యం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరింపజేశాయి. చక్కటి విద్యా బోధన చేసి విద్యార్థుల మన్ననలు అందుకున్న ఉపాధ్యాయుల కు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్, ఎస్.కల్పన, విద్యా వాలింటర్ వెంకట్ రాములు, గ్రామస్థులు చెన్నయ్య, నర్సింహులు , తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబుపేట మండలానికి చెందిన నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరినవారు కోట్ల రాజేష్, ధర్పల్లి శివరాములు, కొల్లగుట్ట తులసి రామ్, మణికంఠ గున్నాల,కేశవులు, సొంత గూటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తులసిరాం నాయక్ ఖాజా మైనొద్దిన్ పద్మమ్మ నిల్య నాయక్ శ్రీహరి భూపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి వెంకటరాజు విరేష్ భాస్కర్ గోపాల్ మధావులు పురోషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ జి చిన్నారెడ్డినీ సన్మానించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి. చిన్నారెడ్డి గారిని నియమించిన సందర్భంగా హైదరాబాదులోని డాక్టర్ జి చిన్నారెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణలో తమ వంతు పాత్ర విజయవంతంగా ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుపల్లి మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి బున్యదిపురం నరేందర్, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న సీరియల్ నటి నీలిమా నాయుడు



**గద్వాల (అల్లంపూర్) మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం రోజు సీనియర్ సీరియల్ నటి నీలిమా నాయుడు కుటుంబ సమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దక్షిణ కాశీగా పిలవబడే ఈ పుణ్యక్షేత్రంలోని ఉన్న తొమ్మిది నవబ్రహ్మ ఆలయాలలో శివలింగాలకు ప్రత్యేక పూజలు చేసి ఎంతో అద్భుతంగా ఈ ప్రాంతంలో ఆలయాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పాపనాసిశ్వర స్వామి ఆలయంలో మరకత మహా శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అంతకుముందు సీరియల్ నటి నీలిమా నాయుడు ఆలయ అర్చకుడు రఘు స్వామి సాగర స్వాగతం పలికి మరకత మహా శివలింగానికి అభిషేకం చేయించారు. పాపనాశేశ్వర స్వామి ఆలయాల గురించి ఈ పుణ్యక్షేత్రంలోని ఉన్న కోటి ఒక లింగాల చరిత్ర గురించి బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి నవబ్రహ్మ ఆలయాల చరిత్ర గురించి పాపానాశేశ్వర స్వామి ఆలయ అర్చకుడు రఘు స్వామి సీరియల్ నటి నీలిమా నాయుడు కుటుంబానికి వివరించారు. మొట్టమొదటిసారిగా జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి దక్షిణ కాశీ సభ్యులవబడే ఈ ప్రాంతంలో వెలసిన నవబ్రహ్మ ఆలయాలు పాపనాశశ్వర స్వామి సంగమేశ్వర ఆలయాలు దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలంగా లభిస్తుందని సీరియల్ నటి నీలిమా నాయుడు తెలిపారు. అత్తారింటికి దారేది, శ్రీమంతుడు అనసూయ పలు సీరియల్ లో ప్రధాన పాత్ర పోషించి మంచి పేరు గుర్తింపుగా తెచ్చుకున్నారు. ప్రస్తుతం దక్షిణ కాశిగా నిలయమైన ఈ పుణ్యక్షేత్రంలో వెలసిన పురాతనమైన 16వ శతాబ్దం నాటి ఈ ఆలయాలలో ముందు ముందు సీరియల్ టీచర్ ఆలోచన చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇంత అద్భుతమైన కట్టడాలను అప్పటి రాజులు ఋషులు ఎంతో అద్భుతంగా ఈ కట్టడాలను నిర్మించడం జరిగిందని ఇంత అద్భుతమైన ఈ కట్టడాలను ఈ ప్రాంతంలో ఉన్న కోటి ఒక లింగాలకు నిలయమైన దక్షిణ కాశీలో ప్రతిరోజు వేలాది మంది భక్తులు ఈ పుణ్యక్షేత్రానికి రావడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసి భక్తులకు దర్శనం చేసుకునే భాగ్యం కల్పించడం అలాగే బాల బ్రహ్మేశ్వర స్వామి వారు దర్శనం కూడా భక్తులకు కోరుకున్న కోరికలు తీర్చుకునే విధంగా ఈ ప్రాంతంలో ఉండడం ఎంతో సంతోషకరమని ఆమె తెలిపారు.

## నూతన కోర్టు భవన నిర్మాణానికై హైకోర్టుకు వెళ్లిన న్యాయవాదులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** శిథిలావస్థకు చేరిన కల్వకుర్తి కోర్టు భవనాన్ని పున:నిర్మించాలని కోరుతూ మంగళవారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి జస్టిస్ విజయం రెడ్డిని కలిసి వివరించారు, అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ మధ్యనే జిల్లా నుండి నూతన కోర్టు భవన నిర్మాణం విషయమై ప్రతిపాదన రావడం జరిగిందని పరిశీలించి అతి త్వరలో నూతన కోర్టు నిర్మాణ అనుమతి ఇవ్వడం జరుగుతుందని న్యాయవాదులకు హామీ ఇచ్చారు, హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి, జస్టిస్ దింపాగ నగేష్ తదితరులను కలిశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వి, లక్ష్మి శర్మ, జీ, వెంకట్ గౌడ్, వెంకట్ రెడ్డి, చిందం కృష్ణయ్య, మల్లేపల్లి జగన్, వెంకటేష్, బార్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, లక్ష్మణ్ రాజ్, జయంతి కుమార్, రాంగోపాల్, ప్రశాంత్, సత్యం, శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**దేవరకద్ర (కౌకుంట్ల)మేజర్ న్యూస్:** నేడు 132 కెవి మరకల్ ఉప కేంద్రాల్లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా నేడు 28- 2-24 బుధవారం రోజు సాయంత్రం 4:00 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్తయ్య కోరారు. ఈ సందర్భంగా దేవరకద్ర, గూర కొండ, బలుసుపల్లి, నార్లోని కుంట, బస్వాపూర్, చౌదర్పల్లి అజిల్లాపూర్, లక్ష్మీ పల్లి, బస్వా పల్లి, గోపన్ పల్లి, గుడిబండ, మరియు మినుగోన్ పల్లి, లో ప్రజలు వినియోగదారులు వ్యాపారస్తులు సహకరించగలరని ఏఈ సత్తయ్య కోరారు.

## అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్టు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్ ల చేతులమీదుగా అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు- 2024" సీనియర్ జర్నలిస్టు మాల్యాల బాలస్వామి అందుకున్నారు. అతిథి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా మాసపత్రిక ఎడిటర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోపలువురు ఉన్నత అధికారులు, ప్రొఫెసర్లు, వివిధ విద్యాసంస్థల ప్రముఖులు, జర్నలిస్టులకు ఈ అవార్డులను సోమవారం రాత్రి హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో అందజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** అంకీళ్ల గ్రామపంచాయతీలోని సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, నారాయణ పేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి కృషి వల్ల మండలంలో ఉన్న ప్రతి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరించినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ గౌడ్, కతాల్ హుస్సేన్, గోవిందు ,రామచంద్రి ,రాజన్న, అంజన్న, సత్తయ్య పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

**- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**- ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో పని చేయాలి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి, 26న ఎన్నికల కమిషన్ ద్వారా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ప్రకటన జారీ చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) తక్షణం అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ని పకడ్బందీగా అమలు చేయాలని 24/48/72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక అధికారి ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను సమర్థంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అని, ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదవి వాటిని తూ.చ.తప్పకుండా అమలు చేయాలన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24 గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోపల, బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయంలో నోడల్ అధికారిగా ఆర్డీవో బాధ్యత వహించాలని చెప్పారు. కోడ్ అమల్లో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏవైనా సమావేశాలు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దు అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్.టి,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆర్.పి.యాక్ట్ 129 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఏవిధమైన ఎన్నికల కోడ్ ను అమలు చేయడం జరిగిందో అదే మాదిరి ఎన్నికల నియమావళిని ఎమ్మెల్సీ ఎన్నికలకు అమలు చేయాలని ఆదేశించారు. ఈ వెబెక్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, పోలీస్ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చొక్కంపేట నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు

**- పూజల్లో పాల్గొన్న యువనేత చించోడు అభిమన్యు రెడ్డి**





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని చొక్కంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివాలయ, నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శివాలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాశన రక్షాబంధనము. ఆచార్యాది రుత్విక్ వరుణం, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమన్యురెడ్డి చొక్కంపేట గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే బుధవారం, గురువారం రోజుల్లో ఆలయంలో ప్రత్యేక పూజలు, విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ వేడుకల్లో మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి, చించోడు గిరిధర్ రెడ్డి దంపతులు, అభిమన్యు రెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకారున్నారు.

## నేడుఎం విఎస్‌లో రాష్ట్రస్థాయి విద్యార్థుల సెమినార్

**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎంవీఎస్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు రాష్ట్రస్థాయి విద్యార్థుల సెమినార్ను నేడు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో సమస్యలు మరియు సవాళ్లు అనే అంశంపై నిర్వహించడం జరుగుతుంది. దీనికి గాను రాష్ట్రంలోనే వివిధ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు పరిశోధన పత్రాలను సమర్పిస్తారని తెలిపారు .కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించడం కొరకు వారిలో సృజనాత్మక కలను బయటకు తీయుటకు ఆర్థిక సమస్యలు వాటికి కారణాలు మరియు పరిష్కార మార్గాల అన్వేషణ నైపుణ్యం సాధించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మావతి తెలిపారు. ఒకరోజు సెమినార్ను కన్వీనర్‌గా ఎస్ఎస్ శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం మల్లికార్జున్లు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ డి మధుసూదన్ రెడ్డి ఓఎస్డి టు విసి, కీనోట్ స్పీకర్గా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గులాం హుస్సేన్ హాజరవుతారని ప్రిన్సిపాల్ తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757